



RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
## వార్తా పత్రిక

విలేకరులు కావలెను
తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన
యువతీ యువకులకు జర్నలిస్ట్‌గా పనిచేసేందుకు సదావకాశం
న్యూస్ వార్ దిన పత్రిక
నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో వార్తా సేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.
94409 91979

నల్లగొండ | epaper.news war.com | శనివారం 04, జులై 2026 | సంపుటి :16 సంచిక :91 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00



## అమర్‌నాథ్ యాత్రికులకు ప్రధాని శుభాకాంక్షలు..

### 'ఐదు సంకల్పాలు' స్వీకరించాలని పిలుపు

జమ్మూ- కశ్మీర్‌లో నేటి (శుక్రవారం) నుంచి ప్రారంభమైన వార్షిక అమర్‌నాథ్ యాత్రను పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ భక్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర యాత్రను ఒక 'గొప్ప భాగ్యం'గా అభివర్ణించిన ప్రధాని, భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో, బాధ్యతాయుతమైన జాతీయ భావనతో భక్తులు ఈ ప్రయాణాన్ని కొనసాగించాలని కోరారు.

వార్త 2లో

## పాలమూరు పౌరుషమా? కల్వకుంట్ల

# పౌరుషమా చూసుకుందాం

తెలంగాణ అప్పులపై మంత్రి జూపల్లి కృష్ణారావు చర్చకు సిద్ధమయ్యారు. సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో చర్చకు సిద్ధమని.. సాయంత్రం 5 గంటలకు వస్తానని బీఆర్ఎస్ నేతలకు మరోసారి సవాల్ విసిరారు. 'మీరు సిద్ధమైతే ముందే చెప్పండి. నా లెక్కలు తప్పు అయితే రాజీనామా చేస్తా. మీ లెక్కలు తప్పు అయితే రాజీనామా చేస్తారా? బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? కేసీఆర్ రాకపోతే జూపల్లి చెప్తున్న లెక్కలు తప్పని మీడియాతో చెప్పమనండి. ఖబడ్దార్.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్.. పాలమూరు పౌరుషమా? కల్వకుంట్ల పౌరుషమా చూసుకుందాం' అంటూ ఛాలెంజ్ చేశారు.'నేనెక్కడికీ పారిపోలేదు. పారిపోయే లక్షణం నాకు లేదు. నా మాటకు కట్టుబడి ఉన్నాను. ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్‌లాగా కేటీఆర్, హరీశ్ వ్యవహరిస్తున్నారు.

వివరాలు 2లో..

'మీరు సిద్ధమైతే ముందే చెప్పండి
నా లెక్కలు తప్పు అయితే
రాజీనామా చేస్తా
మీ లెక్కలు తప్పు అయితే
రాజీనామా చేస్తారా?
ఖబడ్దార్.. కేసీఆర్,
కేటీఆర్, హరీశ్..
'నేనెక్కడికీ పారిపోలేదు.
పారిపోయే లక్షణం నాకు లేదు.
నా మాటకు కట్టుబడి ఉన్నాను.
మంత్రి జూపల్లి సవాల్






## మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు..

### అలాంటి వాళ్లు హిందువులే..

మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. విదేశీ పేరు, పౌరసత్వం ఉన్నంత మాత్రాన హిందూ గుర్తింపును నిరాకరించలేమని తేల్చి చెప్పింది. హిందూ మతాన్ని స్వీకరించడానికి ఎలాంటి సర్టిఫికెట్లు, ప్రత్యేక వేడుకలు అవసరం లేదని మద్రాస్ హైకోర్టు అభిప్రాయపడింది.

2

## అప్పులతో తెలంగాణను

# సర్వనాశనం చేశారు..

### బీఆర్ఎస్‌పై భట్టి విక్రమార్క ఫైర్




2

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పాలనలో అప్పులపై కేసీఆర్ స్పందించాలన్నారు. ఈరోజు(శుక్రవారం) భట్టి మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో మొత్తం అప్పు రూ.8.21 లక్షల కోట్లు అని.. మొత్తం అప్పుల్లో గత ప్రభుత్వ బకాయిలు ఉన్నాయని తెలిపారు. అప్పులు అన్నీ వాస్తవాలు కాదా.. వీటిని ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. అప్పులపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అప్పులను తక్కువ చేసి చూపేందుకే కేటీఆర్, హరీశ్ ప్రయత్నిస్తున్నారని ఉప ముఖ్యమంత్రి మండిపడ్డారు.

## మంత్రులు గోల్ కొడతామని.. సెల్ఫ్


# గోల్ అయ్యారు: హరీశ్ రావు

తెలంగాణ అప్పులకు సంబంధించి మంత్రి జూపల్లి కృష్ణారావు రాసిన లేఖపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రాష్ట్ర అప్పులపై మంత్రి జూపల్లి పంపిన వాట్సాప్ లేఖ అందిందని తెలిపారు. అప్పులపై మంత్రి, ముఖ్యమంత్రి మాటలు విరుద్ధంగా ఉన్నాయన్నారు. అప్పులపై అసెంబ్లీలో తాను మాట్లాడిన వీడియో, ముఖ్యమంత్రి మాట్లాడిన వీడియో జూపల్లికి పంపినట్లు చెప్పారు. మంత్రి లెక్క ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అప్పు రూ. 1.77 లక్షల కోట్లు అని.. =దీ× లెక్కల ప్రకారం రూ. 1.86 లక్షల కోట్లు అని తెలిపారు.



2

2




## ఇరాన్ అగ్రనేతలను కాపాడిన అమెరికా..

### సంచలన విషయాలు వెలుగులోకి!

పశ్చిమాసియా సంక్షోభంలో సరికొత్త అంతర్జాతీయ రహస్యాలు వెలుగులోకి వచ్చాయి. ఇవి.. అమెరికా, ఇజ్రాయెల్ మైత్రి బీటలు వారిందని చెప్పేందుకు మరింత ఊతమిచ్చేలా ఉన్నాయి. ఇరాన్ అగ్రనేతలు, శాంతి చర్చల ప్రతినిధులైన విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బాఘెర్ గాలిబాఫ్ లపై ఇజ్రాయెల్ వేసిన 'హత్య ప్రణాళిక' ను అమెరికా ముందే పసిగట్టి, ఇరాన్‌ను అప్రమత్తం చేయడం ద్వారా వారి ప్రాణాలను కాపాడినట్లు వెల్లడించింది.

2



## గుజరాత్‌లో ఉగ్రవాద

### నెట్‌వర్క్ ఏర్పాటుకు కుట్ర.. 8 మంది అరెస్ట్..

గుజరాత్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్ ఏర్పాటు కోసం ఉగ్రవాద సంస్థ జైష్-ఎ-మహ్మద్ చేసిన కుట్ర వెలుగులోకి వచ్చింది. గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్.. గుజరాత్, మధ్యప్రదేశ్‌లో 8 మందిని అరెస్ట్ చేసింది.

## బిఆర్ఎస్, బిజెపి ఒక్కటేనని

# అందరికీ తెలుసు: మహేష్ గౌడ్


హైదరాబాద్:

వాస్తవాలు చెప్తుంటే బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తప్పుదోవ పట్టిస్తున్నారని టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. మాజీ సిఎం కెసిఆర్ ప్రభుత్వ అప్పులు లెక్కలతో సహా చెప్పామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని వాళ్లని గద్దె దింపారని,



కాళేశ్వరం పేరిట రూ. 1.20 లక్షల కోట్లు బూడిదలో పోశారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. బిఆర్ఎస్, బిజెపి ఒక్కటేనని అందరికీ తెలుసు అని బిజెపి పాలనలో అదానీ, అంబానీ మాత్రమే అభివృద్ధి చెందారని తెలియజేశారు. దేవుని పేరు చెప్పి మోసం చేస్తే..రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు.

2 లో..



## పాకిస్తాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. 40 మంది మృతి

# పాలమూరు పౌరుషమా? కల్వకుంట్ల పౌరుషమా చూసుకుందాం

'మీరు సిద్ధమైతే ముందే చెప్పండి

నా లెక్కలు తప్పు అయితే రాజీనామా చేస్తా

మీ లెక్కలు తప్పు అయితే రాజీనామా చేస్తారా?

ఖబడ్దార్.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్..

'నేనెక్కడికీ పారిపోలేదు. పారిపోయే లక్షణం నాకు లేదు.

నా మాటకు కట్టుబడి ఉన్నాను.

మంత్రి జూపల్లి సవాల్




హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

తెలంగాణ అప్పులపై మంత్రి జూపల్లి కృష్ణారావు చర్చకు సిద్ధమయ్యారు. సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో చర్చకు సిద్ధమని.. సాయంత్రం 5 గంటలకు వస్తానని బీఆర్ఎస్ నేతలకు మరోసారి సవాల్ విసిరారు. 'మీరు సిద్ధమైతే ముందే చెప్పండి. నా లెక్కలు తప్పు అయితే రాజీనామా చేస్తా. మీ లెక్కలు తప్పు అయితే రాజీనామా చేస్తారా? బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? కేసీఆర్ రాకపోతే జూపల్లి చెప్తున్న లెక్కలు తప్పని మీడియాతో చెప్పమనండి. ఖబడ్దార్.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్.. పాలమూరు పౌరుషమా? కల్వకుంట్ల పౌరుషమా చూసుకుందాం' అంటూ ఛాలెంజ్ చేశారు. 'నేనెక్కడికీ పారిపోలేదు. పారిపోయే లక్షణం నాకు లేదు. నా మాటకు కట్టుబడి ఉన్నాను. ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్‌లాగా కేటీఆర్, హరీశ్ వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర అప్పు రూ.3,17,015 కోట్లు అని ఒకసారి, రూ.3,85,045 కోట్లు అని మరోసారి అసెంబ్లీలో కేటీఆర్ అన్నారు. రాష్ట్ర అప్పు రూ.4,26,499 కోట్లు అని ఒకసారి.. రూ.4,17,496 కోట్లు అని మరోసారి హరీశ్ అసెంబ్లీలో అన్నారు. కేసీఆర్ దిగిపోయే సరికి రూ.8,21,651 కోట్ల అప్పు ఉంది. నేను చెప్తున్న లెక్కలు తప్పు అయితే మంత్రి పదవికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తాను. కార్పొరేషన్ ద్వారా తెచ్చిన అప్పులను కేటీఆర్, హరీశ్ ఎందుకు చెప్పడం లేదు. మిషన్ భగీరథ కోసం తెచ్చిన అప్పులు ప్రజలు కడతారా?' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అబద్ధాలు చెప్పే వాడిని కాదని మంత్రి తెలిపారు. ఆత్మ గౌరవం కోసం ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేశానని గుర్తుచేశారు. ఉద్యోగానికి రాజీనామా చేసి వ్యవసాయం చేసుకునే వాడినని తెలిపారు. రాజకీయాల నుంచి వ్యాపారంలోకి రాలేదని.. వ్యాపారం చేసి రాజకీయాల్లోకి వచ్చినట్లు జూపల్లి కృష్ణారావు వెల్లడించారు.

# అమర్‌నాథ్ యాత్రికులకు ప్రధాని శుభాకాంక్షలు..

'ఐదు సంకల్పాలు' స్వీకరించాలని పిలుపు





ఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

జమ్మూ- కశ్మీర్‌లో నేటి (శుక్రవారం) నుంచి ప్రారంభమైన వార్షిక అమర్‌నాథ్ యాత్రను పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ భక్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర యాత్రను ఒక 'గొప్ప భాగ్యం'గా అభివర్ణించిన ప్రధాని, భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో, బాధ్యతాయుతమైన జాతీయ భావనతో భక్తులు ఈ ప్రయాణాన్ని కొనసాగించాలని కోరారు. శివభక్తులను ఉద్దేశించి రాసిన లేఖను ఎక్స్ (శ) వేదికగా పంచుకుంటూ పీఎం మోదీ పలు కీలక విషయాలను ప్రస్తావించారు.'పవిత్రమైన అమర్‌నాథ్ యాత్రలో పాల్గొనడం ఒక గొప్ప భాగ్యం. ప్రతి సంవత్సరం 'బాబా బర్ఫానీ' (మంచు లింగం)ని నేరుగా దర్శించుకునే ఈ అవకాశం లక్షలాది మంది శివభక్తులకు అత్యంత పవిత్రమైన, మరపురాని అనుభూతిని ఇస్తుంది. ఈ సంవత్సరం యాత్రకు సిద్ధమవుతున్న భక్తులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు.' అని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు.

### భారతదేశ ఆధ్యాత్మిక వారసత్వం, భిన్నత్వంలో ఏకత్వం

ఈ యాత్ర భారతదేశ ఆధ్యాత్మిక సంప్రదాయంలో ఒక శాశ్వతమైన అధ్యాయమని ప్రధాని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా సనాతన సంస్కృతిని అనుసరించే లక్షలాది మంది భక్తులు ప్రతి ఏటా బాబా అమర్‌నాథ్ ఆశీస్సుల కోసం జమ్మూ కశ్మీర్‌కు వస్తుంటారని గుర్తుచేశారు. వివిధ ప్రాంతాలు, విభిన్న భాషలు, భిన్నమైన ఆచారాలు ఉన్నప్పటికీ.. మహాదేవుని ఆశీస్సులు పొందాలనే ఒకే ఒక సంకల్పంతో భక్తులంతా ఇక్కడికి తరలివస్తారని, ఈ రెండు నెలల కాలంలో బాబా బర్ఫానీ పవిత్ర సన్నిధిలో భారతదేశ 'భిన్నత్వంలో ఏకత్వం' అనే అద్భుత దృశ్యం ఆవిష్కృతమవుతుందని మోదీ అన్నారు.ఈ యాత్ర సజావుగా సాగడానికి అహర్నిశలు శ్రమిస్తున్న భారత సైన్యం, సీఆర్‌పీఎఫ్, జమ్మూ కశ్మీర్ పోలీస్, ఐటీబీపీ, బీఎస్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు ఆరోగ్య కార్యకర్తలు, పరిపాలనా అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, వాలంటీర్లకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు.. అలాంటి వాళ్లు హిందువులే..

తమిళనాడు: న్యూస్‌వార్ ప్రతినిధి

మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. విదేశీ పేరు, పౌరసత్వం ఉన్నంత మాత్రాన హిందూ గుర్తింపును నిరాకరించలేమని తేల్చి చెప్పింది. హిందూ మతాన్ని స్వీకరించడానికి ఎలాంటి సర్టిఫికెట్లు, ప్రత్యేక వేడుకలు అవసరం లేదని మద్రాస్ హైకోర్టు అభిప్రాయపడింది. ఈ మేరకు తమిళనాడు దేవాదాయ శాఖ ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ, అమెరికా పౌరురాలు లారా ఫ్రాన్సెస్ అయ్యంగార్‌ను హిందూ భక్తురాలిగానే పరిగణించాలని ఆదేశించింది.లారా ఫ్రాన్సెస్‌ను 'అమెరికన్ క్రైస్తవ మహిళ'గా పేర్కొంటూ తమిళనాడు దేవాదాయ శాఖ ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు కొట్టివేసింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. విదేశీయులు అనగానే క్రైస్తవులని అంచనా వేయడం తప్పు అని తెలిపింది. మనఃస్ఫూర్తిగా మతాన్ని ఆచరిస్తూ, హిందూ జీవన విధానాన్ని పాటిస్తే వారు హిందువులే అవుతారని స్పష్టం చేసింది. ఈ మేరకు తంజావూరు ఆలయంలో హిందూ మహిళలకు ఉండే అన్ని పూజా, దర్శన హక్కులు అమెరికన్ మహిళకు కూడా వర్తిస్తాయని తేల్చి చెప్పింది. ఆగమ శాస్త్రాలు, ఆలయ నిబంధనలకు లోబడి విదేశీ హిందూ భక్తురాలికి సమాన హక్కులు కల్పించాలని మద్రాస్ హైకోర్టు హుకుం జారీ చేసింది.

# ఇరాన్ అగ్రనేతలను కాపాడిన అమెరికా.. సంచలన విషయాలు వెలుగులోకి!

వాషింగ్టన్, న్యూస్‌వార్ ప్రతినిధి

పశ్చిమాసియా సంక్షోభంలో సరికొత్త అంతర్జాతీయ రహస్యాలు వెలుగులోకి వచ్చాయి. ఇవి.. అమెరికా, ఇజ్రాయెల్ మైత్రి బీటలు వారిందని చెప్పేందుకు మరింత ఊతమిచ్చేలా ఉన్నాయి. ఇరాన్ అగ్రనేతలు, శాంతి చర్చల ప్రతినిధులైన విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బాఘెర్ గాలిబాఫ్ లపై ఇజ్రాయెల్ వేసిన 'హత్య ప్రణాళిక' ను అమెరికా ముందే పసిగట్టి, ఇరాన్‌ను అప్రమత్తం చేయడం ద్వారా వారి ప్రాణాలను కాపాడినట్లు ఓ నివేదిక వెల్లడించింది. ప్రముఖ అంతర్జాతీయ పత్రిక 'ది న్యూయార్క్ టైమ్స్' (చీ) ఈ రక్షణ రహస్యాలను బహిర్గతం చేసింది.ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీని ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో హతమార్చిన తర్వాత, ఇరాన్ ఉన్నత స్థాయి నాయకత్వాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని ఇజ్రాయెల్ వ్యూహం రచించింది. అయితే, ఏప్రిల్ 8న జరిగిన మొదటి తాత్కాలిక కాల్పుల విరమణ తర్వాత అమెరికాతో అణు, శాంతి చర్చలు జరపడానికి ఇరాన్ తరఫున అరాగ్చీ, గాలిబాఫ్ బాధ్యతలు చేపట్టారు. ఇది ఇజ్రాయెల్‌కు ససేమిరా ఇష్టం లేదు.

### మిడ్-ఎయిర్ డ్రామా.. గాలిబాఫ్ విమానం అత్యవసర ల్యాండింగ్

న్యూయార్క్ టైమ్స్ నివేదిక ప్రకారం.. ఏప్రిల్ 12న ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ గాలిబాఫ్ పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్‌తో చర్చలు ముగించుకుని తిరిగి ఇరాన్‌కు విమానంలో ప్రయాణమయ్యారు. గాలిబాఫ్ ప్రయాణిస్తున్న విమానాన్ని కూల్చివేయడానికి ఇజ్రాయెల్‌కు చెందిన రెండు ఫైటర్ జెట్స్ ఇరాక్ మీదుగా ఇరాన్ వైమానిక పరిధిలోకి ప్రవేశించాయి. ఈ నిఘా సమాచారాన్ని అమెరికా ఇంటెలిజెన్స్ ముందే గుర్తించి, ప్రాంతీయ దేశాల (పాకిస్థాన్, ఖతార్) మధ్యవర్తుల ద్వారా ఇరాన్ ప్రభుత్వానికి అత్యవసర హెచ్చరికలు పంపింది. సమాచారం అందిన వెంటనే ఇరాన్ రక్షణ దళాలు గాలిబాఫ్ విమానాన్ని టెహ్రాన్‌కు వెళ్లకుండా దారి మళ్లించి, ఈశాన్య ప్రాంతంలోని 'మషద్' (మీఘంస్త్రష్ఘుఃం) నగరంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేయించాయి. ఆ తర్వాత గాలిబాఫ్ రోడ్డు మార్గంలో సురక్షితంగా టెహ్రాన్ చేరుకున్నారు.

### ఇజ్రాయెల్‌ను అమెరికా ఎందుకు అడ్డుకుంది?

ఇరాన్‌తో శాంతి చర్చలు జరుపుతున్న సమయంలో ఆ దేశ ప్రధాన దౌత్యవేత్తలను ఇజ్రాయెల్ హతమరిస్తే, చర్చలు పూర్తిగా దారి తప్పి, అమెరికా కూడా నేరుగా ఇరాన్‌తో పెద్ద ఎత్తున యుద్ధంలోకి దిగాల్సి వస్తుందని వాషింగ్టన్ భయపడింది. 'వారినీ చంపేస్తే ఇక మనం శాంతి చర్చలు జరపటానికి ఇరాన్‌లో ఒక్క నేత కూడా మిగలడు' అని పాకిస్థాన్ దౌత్యవేత్తలు కూడా అమెరికాకు స్పష్టం చేశారు. దీంతో అమెరికా స్వయంగా రంగంలోకి దిగి ఇజ్రాయెల్‌ను వెనక్కి తగ్గాలని ఆదేశించిందని కూడా సదరు నివేదిక వెల్లడించింది.ఇదిలా ఉంటే, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ గాలిబాఫ్ ప్రాణాపాయం నుంచి తప్పించుకోవడం ఇదే మొదటిసారి కాదు. జూన్ 2025లో జరిగిన 12 రోజుల యుద్ధంలో, అలాగే ఈ ఏడాది జరిగిన ఘర్షణల్లో ఇరాన్ భూగర్భ బంకర్లపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల శిథిలాల నుంచి గాలిబాఫ్ రెండుసార్లు ప్రాణాలతో బయటపడ్డారు.

# అప్పులతో తెలంగాణను సర్వనాశనం చేశారు..

## బీఆర్ఎస్‌పై భట్టి విక్రమార్క ఫైర్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పాలనలో అప్పులపై కేసీఆర్ స్పందించాలన్నారు. ఈరోజు(శుక్రవారం) భట్టి మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో మొత్తం అప్పు రూ.8.21 లక్షల కోట్లు అని.. మొత్తం అప్పుల్లో గత ప్రభుత్వ బకాయిలు ఉన్నాయని తెలిపారు. అప్పులు అన్నీ వాస్తవాలు కాదా.. వీటిని ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. అప్పులపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అప్పులను తక్కువ చేసి చూపేందుకే కేటీఆర్, హరీశ్ ప్రయత్నిస్తున్నారని ఉపముఖ్యమంత్రి మండిపడ్డారు. మంత్రిగా పనిచేశానని మర్చిపోయి మరీ హరీశ్ మాట్లాడుతున్నారని.. అనేక అంశాలపై అబద్ధాలు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. వాస్తవాలను ప్రజల దృష్టికి తేవాలన్నారు. బీఆర్ఎస్ నేతల అబద్ధాలు ప్రజల్లోకి వెళ్లకూడదన్నారు. సోషల్ మీడియా ద్వారా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాల పునాదులపై పదేళ్లు పరిపాలించారని.. బీఆర్ఎస్ చేసిన అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విరుచుకుపడ్డారు. అప్పుల భారం రాష్ట్రంపై వేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. బుకాయింపులు, అసత్యాలతో ఎన్నాళ్లు మోసం చేస్తారంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మంత్రులు గోల్ కొడతామని.. సెల్ఫ్ గోల్ అయ్యారు: హరీశ్ రావు

సంగారెడ్డి, న్యూస్‌వార్ ప్రతినిధి

తెలంగాణ అప్పులకు సంబంధించి మంత్రి జూపల్లి కృష్ణారావు రాసిన లేఖపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రాష్ట్ర అప్పులపై మంత్రి జూపల్లి పంపిన వాట్సాప్ లేఖ అందిందని తెలిపారు. అప్పులపై మంత్రి, ముఖ్యమంత్రి మాటలు విరుద్ధంగా ఉన్నాయన్నారు. అప్పులపై అసెంబ్లీలో తాను మాట్లాడిన వీడియో, ముఖ్యమంత్రి మాట్లాడిన వీడియో జూపల్లికి పంపినట్లు చెప్పారు. మంత్రి లెక్క ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అప్పు రూ.1.77 లక్షల కోట్లు అని.. =దీ× లెక్కల ప్రకారం రూ.1.86 లక్షల కోట్లు అని తెలిపారు. సీఎం రేవంత్ అసెంబ్లీలో చెప్పిన ప్రకారం రూ.3.47 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయన్నారు.

### జూపల్లి సవాల్‌పై..

పూటకో సవాల్.. రోజుకో అడ్రస్‌లా మంత్రి జూపల్లి తీరు ఉందని హరీశ్ వ్యాఖ్యానించారు. నిన్న తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పింది జూపల్లే అని.. మాటమార్చి గన్‌పార్క్‌కు వెళ్లారన్నారు. గన్‌పార్క్‌కు రాకుండా తమను పోలీసులు అడ్డుకున్నారన్నారు. చర్చకు కేసీఆర్ రావాలని ఇప్పుడు అంటున్నారని తెలిపారు. మంత్రులు గోల్ కొడతామని సెల్ఫ్ గోల్ అయ్యారని మాజీ మంత్రి హరీశ్ రావు ఎద్దేవా చేశారు.

# గుజరాత్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్ ఏర్పాటుకు కుట్ర.. 8 మంది అరెస్ట్..

ఇంటర్‌నెట్ డెస్క్:

గుజరాత్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్ ఏర్పాటు కోసం ఉగ్రవాద సంస్థ జైష్-ఎ-మహ్మద్ చేసిన కుట్ర వెలుగులోకి వచ్చింది. గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్.. గుజరాత్, మధ్యప్రదేశ్‌లో 8 మందిని అరెస్ట్ చేసింది. గుజరాత్ ఏటీఎస్ అధికారులు గురువారం గుజరాత్‌లోని బనస్కాంత, పటాన్, నవ్‌సారితో పాటు పొరుగు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లోని దేవాస్ ప్రాంతంలో ఏకకాలంలో దాడులు నిర్వహించి ఈ 8 మందిని అదుపులోకి తీసుకున్నారు.నిందితులను అహ్మద్ గాజీవాలా, ఇబ్రహీం ఘూఘా, ముదస్సిర్ గాజీవాలా, జకారియా దురానీ, ముఫ్తీ ఫౌజాన్ దౌవా, మహ్మద్ అమీన్ పాలన్‌పురి, మహ్మద్ అబ్దుల్ సాఫ్దీ, బిలాల్ దురానీ ఘూఘాగా గుర్తించారు. వీరిలో ముగ్గురు సిద్ధ్‌పూర్, చిఖ్లీలోని మతపరమైన విద్యాసంస్థలతో సంబంధం ఉన్నట్లు తేలింది. నిందితులంతా జైష్-ఎ-మహ్మద్ సంస్థ తరఫున యాక్టివ్‌గా పనిచేస్తూ.. గుజరాత్ వ్యాప్తంగా తమ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి పని చేస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు.అంతేకాదు.. ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతుగా రిక్రూట్‌మెంట్లు చేపట్టడానికి ప్లాన్ చేసినట్లు తేల్చారు. అధికారులు అరెస్టైన వారిపై ఉగ్రవాద నిరోధక చట్టాల కింద కేసులు నమోదు చేశారు. వారినుంచి డిజిటల్ పరికరాలు, ఇతర ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రవాద సంస్థతో దేశవ్యాప్త సంబంధాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# పాకిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. 40 మంది మృతి

ఇస్లామాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి

పాకిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఖైబర్ పఖ్తుంఖ్వాలో బస్సు లోయలో పడి 40 మంది మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో ఎక్కువ మంది చిన్నారులు, మహిళలు ఉన్నారు. శుక్రవారం తెల్లవారుజామున బలోచిస్థాన్-ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సుల మధ్య దారాసర్ ప్రాంతంలో బస్సు అదుపు తప్పి లోయలో పడినట్లు బలోచిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి షాహిద్ రింద్ తెలిపారు. బస్సు క్వెట్టా నుంచి ఇస్లామాబాద్‌కు ప్రయాణికులతో వెళుతుండగా.. మార్గ మధ్యంలో మరో బస్సు బ్రేక్ డౌన్ అయింది. అందులోని ప్రయాణికులను కూడా ఈ బస్సులో ఎక్కించుకున్నారని షాహిద్ తెలిపారు. సామర్థ్యానికి మించి బస్సు ప్రయాణిస్తుండటంతో అదుపు తప్పి లోయలోకి పడిపోయినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు.

# నార్సింగి పోలీస్ స్టేషన్ నుంచి తప్పించుకున్న నిందితుడు... హర్యానాలో అరెస్టు

## కస్టడీ నుంచి పరారైన గంజాయి కేసు నిందితుడుని హర్యానాలో అరెస్ట్ చేసిన సైబరాబాద్ పోలీసులు..?

హైదరాబాద్:

నార్సింగి పోలీస్ స్టేషన్ కస్టడీ నుంచి తప్పించుకు తిరుగుతున్న అంతర్రాష్ట్ర గంజాయి నిందితుడు ముజఫర్‌ను సైబరాబాద్ పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ (సీపీ) రమేష్ ప్రెస్ మీట్‌లో వెల్లడించారు.?బాత్‌రూమ్ అద్దాలు పగలగొట్టి పరారి?కొద్దిరోజుల క్రితం నార్సింగి పోలీసులు గంజాయి కేసులో ముజఫర్ అనే నిందితుడిని అరెస్ట్ చేసి విచారణ నిమిత్తం స్టేషన్‌లో ఉంచారు. అయితే, పోలీసుల కన్నుగప్పి బాత్‌రూమ్‌లోకి వెళ్లిన నిందితుడు, అక్కడి కిటికీ అద్దాలను పగలగొట్టి అత్యంత నాటకీయంగా పోలీస్ కస్టడీ నుంచి పరారయ్యాడు. పోలీస్ స్టేషన్ నుంచే నిందితుడు తప్పించుకోవడంతో సైబరాబాద్ పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. సిపి రమేష్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. సాంకేతిక పరిజ్ఞానం, నిఘా వర్గాల సమాచారంతో నిందితుడి కదలికలను పోలీసులు నిరంతరం పర్యవేక్షించారు. ఈ క్రమంలో నిందితుడు ముజఫర్ తన భార్యతో కలిసి పోలీసులకు దొరకకుండా ఉండేందుకు ఢిల్లీకి పారిపోతున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది.?హర్యానాలో అదుపులోకి..?వెంటనే అలర్ట్ అయిన సైబరాబాద్ ప్రత్యేక బృందాలు నిందితుడిని వెంబడించాయి. హర్యానా సరిహద్దుల్లో నిందితుడిని, అతని భార్యను పోలీసులు విజయవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని హైదరాబాద్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు.?సిపి రమేష్ ప్రకటన: "నిందితుడు ఎంతటి చాకచక్యంగా తప్పించుకున్నా, అంతే వేగంగా సాంకేతికతను ఉపయోగించి హర్యానాలో పట్టుకోవడం జరిగింది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై, డ్రగ్స్ ముఠాలపై కఠిన చర్యలు ఉంటాయి" అని సిపి స్పష్టం చేశారు. కేసుకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై కూడా అంతర్గత విచారణ జరుపుతామని ఆయన పేర్కొన్నారు.



న్యూస్ వార్
వార్తా పత్రిక

# యూజర్‌నేమ్ ఫీచర్ ఇంకా అందుబాటులోకి తీసుకురాలేదు

**దశలవారీగా తీసుకొచ్చే ప్రయత్నంలో ఉన్నాం**

**యూజర్ నేమ్ ఉన్నా ఫోన్ నంబర్ తప్పనిసరి**

**కేంద్రం అభ్యంతరాలకు వాట్సాప్ సమాధానం**




**న్యూఢిల్లీ,**

వాట్సాప్‌లో ప్రవేశపెట్టబోతున్న యూజర్‌నేమ్ ఫీచర్‌పై కేంద్ర ప్రభుత్వం వ్యక్తం చేసిన ఆందోళనల నేపథ్యంలో మెటా సంస్థకు చెందిన వాట్సాప్ కీలక వివరణ ఇచ్చింది. ప్రస్తుతం యూజర్‌నేమ్ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకురాలేదని, వినియోగదారులు తమకు నచ్చిన యూజర్ నేమ్‌ను ముందస్తుగా రిజర్వ్ చేసుకునే అవకాశం మాత్రమే కల్పించామని స్పష్టం చేసింది. ఈ ఫీచర్‌ను ఈ ఏడాది చివర్లో దశలవారీగా అమలు చేస్తామని వెల్లడించింది. యూజర్‌నేమ్ ఫీచర్‌తో వినియోగదారులు తమ మొబైల్ నంబర్‌ను వెల్లడించకుండా కొత్త వ్యక్తులు, గ్రూపులతో కనెక్ట్ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపింది. ఈ ఫీచర్‌తో గోప్యత, భద్రత, నకిలీ ఖాతాలు, మోసాలు వంటి అంశాలపై వస్తున్న సందేహాలకు ఎక్స్ వేదికగా వివరణ ఇచ్చింది. యూజర్‌నేమ్‌ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సృష్టించాల్సిన అవసరం లేదని వాట్సాప్ తెలిపింది. ఇది పూర్తిగా వారి ఇష్టమని పేర్కొంది. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లో ఇప్పటికే ఉన్న యూజర్‌నేమ్‌లు ఆయా ఖాతాదారుల కోసం రిజర్వ్ చేయబడతాయని వాట్సాప్ తెలిపింది. అలాగే ప్రముఖులు, ప్రభుత్వ సంస్థలు, సెలబ్రిటీలు, మెటా వెరిఫైడ్ ఖాతాలకు సంబంధించిన పేర్లు, వాటి వేరియేషన్లు కూడా దుర్వినియోగానికి గురి కాకుండా రక్షిస్తామని పేర్కొంది. ఒకవేళ సాధారణ పేరు ఇప్పటికే మరొకరు తీసుకున్నట్లయితే, ప్రత్యామ్నాయ యూజర్‌నేమ్‌లను సూచించే జనరేటర్‌ను ఉపయోగించుకోవచ్చని తెలిపింది. తన యూజర్‌నేమ్‌కు దగ్గరగా మరో వ్యక్తి పేరు సృష్టించి మోసాలకు పాల్పడితే ఎలా అనే ప్రశ్నకు వాట్సాప్ స్పందించింది. యూజర్‌నేమ్‌లను సెర్చ్ చేసే అవకాశం ఉండదని స్పష్టం చేసింది. యూజర్‌నేమ్ ఆధారంగా సందేశాలు పంపే ఫీచర్ అందుబాటులోకి వచ్చిన తర్వాత, కొత్త వ్యక్తి నుంచి మెసేజ్ వస్తే అతని దేశం, ఖాతా వివరాలు, భద్రతా హెచ్చరికలు చూపిస్తామని తెలిపింది. ఇప్పటికే ఉన్న బ్లాక్, రిపోర్ట్ వంటి భద్రతా చర్యలు యథావిధిగా కొనసాగుతాయని పేర్కొంది. యూజర్‌నేమ్‌తో పాటు 'యూజర్‌నేమ్ కీ' అనే అదనపు భద్రతా వ్యవస్థను కూడా ప్రవేశపెడుతున్నట్లు వాట్సాప్ వెల్లడించింది. దీన్ని యాక్టివేట్ చేసుకుంటే, అవతలి వ్యక్తికి యూజర్‌నేమ్‌తో పాటు కీ కూడా తెలిసి ఉండాల్సి ఉంటుంది. అవసరమైతే ఈ కీని ఎప్పుడైనా మార్చుకునే అవకాశం ఉంటుందని తెలిపింది. ఫేస్‌బుక్ లేదా ఇన్‌స్టాగ్రామ్‌లో ఉన్న అదే యూజర్‌నేమ్‌ను వాట్సాప్‌లో కూడా ఉపయోగించాలనుకునే వారు ముందుగా ఆ ఖాతాలను లింక్ చేసి యాజమాన్యాన్ని నిర్ధారించుకోవాల్సి ఉంటుందని తెలిపింది. అనంతరం కావాలంటే ఆ ఖాతాలను అన్‌లింక్ చేసుకునే అవకాశం కూడా ఉంటుందని వెల్లడించింది. యూజర్‌నేమ్ ఫీచర్ అమలుతో నకిలీ గుర్తింపులు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఆర్థిక మోసాలు పెరిగే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వ అధికారులు, ఆర్థిక సంస్థలు, ప్రజాప్రతినిధుల పేర్లతో పోలిన యూజర్‌నేమ్‌లను దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని పేర్కొంటూ ప్రభుత్వంతో సంప్రదింపులు పూర్తయ్యే వరకు ఈ ఫీచర్‌ను అమలు చేయొద్దని వాట్సాప్‌ను ఆదేశించింది. అలాగే ఫీచర్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, భద్రతా చర్యలపై మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని నోటీసు జారీ చేసింది. దీనిపై స్పందించిన వాట్సాప్ ప్రతినిధి ప్రస్తుతం యూజర్‌నేమ్‌లను రిజర్వ్ చేసుకునే అవకాశం మాత్రమే కల్పించామని, యూజర్‌నేమ్ ఆధారంగా మెసేజింగ్ సేవ ఇంకా ప్రారంభం కాలేదని

స్పష్టం చేశారు. ప్రముఖులు, ప్రభుత్వ సంస్థలు, సెలబ్రిటీలు, మెటా వెర్గి÷డ్ ఖాతాలకు సంబంధించిన యూజర్‌నేమ్‌లను వారి అసలు యజమానుల కోసమే రిజర్వ్ చేసినట్లు తెలిపారు. అలాగే యూజర్‌నేమ్‌ను కచ్చితంగా తెలుసుకోవాల్సిన విధానం, యూజర్‌నేమ్ కీ, అనుమానాస్పద కార్యకలాపాల గుర్తింపు, మోసాల నివారణ వంటి పలు భద్రతా చర్యలను అమలు చేస్తున్నట్లు వివరించారు. వాట్సాప్‌ను ఉపయోగించడానికి మొబైల్ నంబర్ తప్పనిసరిగా కొనసాగుతుందని కూడా స్పష్టం చేశారు.

**సంపాదకీయం...**

# జిఓ ఇచ్చారు, టీచర్లను మరిచారు!

**కొత్త విద్యా సంవత్సరం ఆరంభమైంది. ఈ సమయంలో విద్యా వ్యవస్థకు వెన్నెముక లాంటి ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురిచేసి నాణ్యమైన విద్యను ఆశించలేం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయాన్ని కేవలం ఒక పరిపాలనాపరమైన అంశంగా కాకుండా, వేలాది కుటుంబాల మనుగడకు సంబంధించిన సమస్యగా చూడాలి. 317 జిఓ బాధితుల కోసం విడుదలైన 190 నం. జిఓతో ఉద్యోగుల కు న్యాయం చేసిన ప్రభుత్వం విద్యాశాఖలో సైతం వెంటనే అమలు చేసి ఉపాధ్యాయులకు ఊరట కలిగించాలి. సమాజంలో ఎప్పుడూ ఉన్నత స్థానమే ఉంటుంది. కానీ, నేడు రాష్ట్రంలోని వేలాది మంది గురువులు తీవ్ర మానసిక ఆందోళనతో, కిలోమీటర్ల ప్రయాణ బడలికతో రోడ్లపైనే కాలం వెళ్లదీయాల్సి రావడం విచారకరం. గత ప్రభుత్వం ఏకపక్షంగా రుద్దిన 317 జిఓ తెచ్చిన విపత్కర పరిస్థితులే ఇందుకు కారణం. ఈ జిఓ నష్టాన్ని సవరించి, ఉపాధ్యాయులకు న్యాయం చేస్తామన్న హామీతోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ, నేడు ఉత్తర్వులు ఇవ్వడానికే పరిమితమై, ఆచరణలో ఉపాధ్యాయుల ప్రయోజనాలను విస్మరించడం తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది.**

2021 డిసెంబర్ 6న నాటి కెసిఆర్ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో కనీసం సంప్రదింపులు కూడా జరపకుండా ఏకపక్షంగా జిఓ 317ను జారీ చేసింది. స్థానికతను పూర్తిగా తుంగలో తొక్కి, కేవలం సీనియారిటీ ప్రాతిపదికన వేలాది మంది ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాల నుంచి వందల కిలోమీటర్ల దూరానికి బదిలీ చేశారు. భవిష్యత్తులో మళ్లీ సొంత గూటికి చేరుకునే అవకాశం లేకుండా ఈ ఉత్తర్వులు ఉపాధ్యాయుల జీవితాలను దారుణంగా దెబ్బతీశాయి. ఫలితంగా కుటుంబాలు ముక్కలయ్యాయి. వృద్ధులైన తల్లిదండ్రులు ఒకచోట, చదువుకునే పిల్లలు మరోచోట, ఉద్యోగాలు చేసే భార్యాభర్తలు ఇంకోచోట అన్నట్టుగా బతుకులు ఛిద్రమయ్యాయి. మనస్తాపం భరించలేక ఎంతోమంది ఉపాధ్యాయులు అనారోగ్యం పాలవడమే కాకుండా, పలువురు గుండె పగిలి ప్రాణాలు కోల్పోవడం అత్యంత విచారకరం. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా ఉపాధ్యాయ సంఘాలు 2022 నుంచి సుదీర్ఘ పోరాటాలు చేశాయి. కెసిఆర్ ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకున్న పాపాన పోలేదు. 2023లో అధికారం చేపట్టిన రేవంత్‌రెడ్డి సర్కారు, సానుకూలంగా స్పందించింది. ముగ్గురు మంత్రులతో కేబినెట్ సబ్–కమిటీ వేసింది. కమిటీ సిఫారసుల మేరకు 317 బాధితులకు ఊరటనిస్తూ 2025 సెప్టెంబర్ 16న జిఓ 190ను విడుదల చేసింది. తాత్కాలిక బదిలీలు లేదా డిప్యూటేషన్ల ద్వారా బాధితులను సొంత జిల్లాలకు పంపేందుకు ఈ ఉత్తర్వులు మార్గం సుగమం చేశాయి. దాంతో వేలాది మంది ఉపాధ్యాయుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే పంచాయతీ రాజ్, రెవెన్యూ, వెటర్నరీ, అగ్రికల్చర్ వంటి పలు కీలక శాఖల్లో 190 జిఓను విజయవంతంగా అమలు చేశారు. క్లియర్ వెకెన్సీస్‌లలో మాత్రమే రెవిన్యూ శాఖలో డిప్యూటేషన్ ఉత్తర్వులు ఇచ్చినందున సదరు ఉద్యోగులకు డిప్యూటేషన్ ప్లేస్‌లోనే జీతాలు చెల్లించాలని క్లారిఫికేషన్ ఇచ్చి ప్రభుత్వం ఉదారతను చాటుకుంది. పాఠశాల విద్యాశాఖపై ఎందుకీ చిన్నచూపు? అన్ని శాఖల ఉద్యోగులకు న్యాయం జరిగిన వేళ... లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాల విద్యాశాఖలో పని చేస్తున్న ఉపాధ్యాయుల విషయంలో మాత్రం అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. విద్యాశాఖలో జిఓ 190 అమలు ఊసే ఇప్పటి వరకు ఎత్తకపోవడం పాలకుల ఉదాసీనతకు అద్దం పడుతోంది. దాదాపు 3,200 మంది ఉపాధ్యాయులు.. ముఖ్యంగా మహిళా టీచర్లు సొంత జిల్లాలకు పంపించే ఉత్తర్వులకు నోచుకోక, నిత్యం వందల కిలోమీటర్ల ప్రమాదకర ప్రయాణాలు చేస్తూ దినమొక గండంగా కాలం వెళ్లదీస్తున్నారు. రోజూ గంటల కొద్దీ ప్రయాణ అలసటతో ఉన్న ఉపాధ్యాయుడు తరగతి గదిలో పూర్తి సామర్థ్యంతో ఎలా బోధించగలడు? ఇది కేవలం ఉపాధ్యాయుల వ్యక్తిగత సమస్య మాత్రమే కాదు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థుల విద్యా ప్రమాణాలను దెబ్బతీసే తీవ్రమైన అంశం కూడా. ఇతర శాఖల ఉద్యోగులకు వర్తించిన నిబంధనలు, ఉపాధ్యాయుల వద్దకు వచ్చేసరికి ఎందుకు అడ్డంకిగా మారుతున్నాయి? అధికారుల కాలయాపన వల్లే ఈ ప్రక్రియ నిలిచిపోయిందా? లేక ఉపాధ్యాయులంటే ప్రభుత్వ పెద్దలకు అంత చులకన భావమా? కారణమేంటో అధికారులు చెప్పాలి కదా! ఆత్మీయతకు అద్దం తెలంగాణ భాష సీఎం గారూ.. చొరవ తీసుకోండి! కొత్త విద్యా సంవత్సరం ఆరంభమైంది. ఈ సమయంలో విద్యా వ్యవస్థకు వెన్నెముక లాంటి ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురిచేసి నాణ్యమైన విద్యను ఆశించలేం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయాన్ని కేవలం ఒక పరిపాలనాపరమైన అంశంగా కాకుండా, వేలాది కుటుంబాల మనుగడకు సంబంధించిన సమస్యగా చూడాలి. 317 జిఓ బాధితుల కోసం విడుదలైన 190 నం. జిఓతో ఉద్యోగులకు న్యాయం చేసిన ప్రభుత్వం విద్యాశాఖలో సైతం వెంటనే అమలు చేసి ఉపాధ్యాయులకు ఊరట కలిగించాలి. మనసుంటే తప్పకుండా మార్గం ఉంటుంది. 190 జిఓ అమలును రేషనలైజేషన్



ప్రక్రియతో ముడిపెట్టకుండా ప్రస్తుతం ఉన్న వాస్తవ ఖాళీ పోస్టులను పరిగణనలోకి తీసుకొని టీచర్లకు తాత్కాలిక బదిలీ చేయాలి. ముఖ్యమంత్రే నేరుగా జోక్యం చేసుకుని తాత్కాలిక బదిలీలు/ డిప్యూటేషన్ ఉత్తర్వులు జారీ చేయాలని ఉపాధ్యాయ లోకం డిమాండ్ చేస్తోంది. గురువుల ఆవేదనను అర్థం చేసుకొని ప్రజా ప్రభుత్వ పాలకుడిగా సిఎం రేవంత్‌రెడ్డి తక్షణమే న్యాయం చేయాలి.

## మావిగన్ అంటే ఇక సున్నాకే పరిమితం

**జగన్‌ను హెచ్చరించిన మంత్రి గొట్టిపాటి**



**అమరావతి,**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రాజధానుల పేరుతో ఎన్నికలకు వెళ్తే వైసీపీకి 11 సీట్లు వచ్చాయని.. ఇప్పుడు మావిగన్ అనే పిచ్చిచేష్టలతో ఎన్నికలకు వెళ్తే సున్నాకే పరిమితం అవుతారంటూ వ్యాఖ్యానించారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో మంత్రి పాల్గొ?న్నారు. అనంతరం మాట్లాడుతూ.. జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేయాలనే లక్ష్యంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మూడు రాజధానుల పేరుతో ఒక్క ఇటుక కూడా పెట్టకుండా.. రూ.450 కోట్లు ఖర్చుపెట్టి తన కోసం ప్యాలెస్ నిర్మించుకున్నారని ఆరోపించారు. అమరావతి నిర్మాణ పనులు వేగవంతంగా జరుగు తున్నాయని చూసి ఓర్చుకోలేక జగన్ విషం కక్కారని మంత్రి వ్యాఖ్యానించారు. అమరావతిపై తనకు ఎటువంటి వ్యతిరేకతలేదని.. 33000 ఎకరాలు కావాలని చెప్పిన వ్యక్తి జగన్ అని గుర్తుచేశారు. అమరావతి లోనే ఇల్లు కట్టుకున్నానని ఆనాడు ప్రజల్ని నమ్మించారన్నారు. అందుకే ప్రజలు నీకు బుద్ధి చెప్పి 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు సాధించేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలూ కష్టపడుతున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు.

## ఎన్టీపీసి సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ పూర్తి

**వాణిజ్య ఉత్పత్తిలోకి**

**176మెగావాట్ల సోలార్ విద్యుత్**

**కరీంనగర్,**

రామగుండం ఎన్టీపీసీలోని బ్యాలెన్స్ రిజర్వాయర్‌లో 176మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టు పూర్తిస్థాయి వాణిజ్య ఉత్పత్తి దశలోకి చేరుకుంది. తాజాగా మంగళవారం చివరి 41.6మెగావాట్ల యూనిట్ కమర్షియల్ ఆపరేషన్‌లోకి వచ్చింది. ఈ ప్రాజెక్టులో 56మెగా వాట్ల ఫ్లోటింగ్ సోలార్, 120మెగావాట్ల సర్ఫేస్‌సోలార్ ప్రాజెక్టును నిర్మించారు. ఎన్టీపీసీ రిజర్వాయర్‌లో ఇంతకుముందు 100మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును నిర్మించారు. మూడేళ్లుగా ఈ ప్రాజెక్టు పూర్తి స్థాయి సామర్థ్యంతో పనిచేస్తుంది. ఈక్రమంలో ఈప్రాజెక్టు విస్తరణను ఎన్టీపీసీ యాజ మాన్యం చేపట్టింది. 176మెగావాట్ల కంబైన్డ్ సోలార్ ప్రాజెక్టుకు సంబంధించి తొలిదశ వంద మెగావాట్లు గత మే 2న, రెండో దశ 34.4 మెగావాట్లు మే29న వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించాయి. తాజాగా మిగిలిన 41.6 మెగావాట్లు మంగళవారం నుంచి అందు బాటులోకి వచ్చింది. దీంతో దేశవ్యాప్తంగా ఎన్టీపీసీ సంస్థ మొత్తం స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 90,899మెగావాట్లకు, వాణిజ్య విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 89,819 మెగావాట్లకు పెరిగింది. రామగుండం ఎన్టీపీసీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో నెలకొ ల్పిన 156 మెగావాట్ల ఎ÷–లోటింగ్ సౌర విద్యుత్‌కేంద్రం దక్షిణాదిలోనే అతిపెద్దదిగా గుర్తింపు పొందింది.

## ఎల్‌నినోతో తక్కువ వర్షపాతం

**కేంద్రం తాజా అంచనాలు**

**న్యూఢిల్లీ**

ఎల్ నినో ప్రభావం కారణంగా దేశంలో సాధారణం కంటే తక్కువగా వర్షాలు కురిసే 315 జిల్లాలను కేంద్ర వ్యవసాయ శాఖ గుర్తించింది. ఈ జిల్లాలు కలిగిన ఆయా రాష్ట్రాలు తమ అత్యవసర ప్రణాళికలను అమలు చేయాలని ఆదేశించింది. ఈ 315 జిల్లాల్లో 25 శాతం కంటే తక్కువ సాగునీటి వసతి కలిగిన 111 జిల్లాలను అత్యంత ప్రమాదకమైన కేటగిరీగా గుర్తించారు. 25 నుంచి 50 శాతంలోపు సాగునీటి వసతి ఉన్న మరో 76 జిల్లాలను మధ్యస్థ ప్రమాదకర



కేటగిరీలో చేర్చగా, 50 శాతం కంటే ఎక్కువ సాగునీటి సౌకర్యం ఉన్న 128 జిల్లాలను సాపేక్షంగా తక్కువ ముప్పు ఉన్న ప్రాంతాలుగా పరిగణించారు. అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్న జిల్లాలు ఎక్కువగా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో కేంద్రీకృతమై ఉన్నాయి. మిగిలిన జిల్లాలు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, బీహార్, జార్ఖండ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నాయి. బలహీనమైన రుతుపవనాల ప్రభావాన్ని తట్టుకునేందుకు పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు, నూనె గింజల సాగువైపు రైతులను ప్రోత్సహించాలని కేంద్రం రాష్ట్రాలకు సూచించింది. పంటల వైవిధ్యం, తేమ సంరక్షణ, సమర్థవంతమైన నీటి యాజమాన్యం వంటి వ్యూహాలను అనుసరించాలని తెలిపింది. చెరువుల మరమ్మతులు, చెక్ డ్యామ్‌ల పునరుద్ధరణ, కాలువల్లో పూడికతీత, నీటి సంరక్షణ నిర్మాణాల విస్తరణ ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని బలోపేతం చేయాలని రాష్ట్రాలను ఆదేశించింది. మరోవైపు 2026 ద్వితీయార్థంలో ఎల్ నినో తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందని ఐక్యరాజ్యసమితి వాతావరణ సంస్థ హెచ్చరించింది. 'సౌత్ ఏషియన్ ?÷–లకెమేట్ అవుట్ లుక్ ఫోరం' అంచనాల ప్రకారం భారతదేశంలో దీర్ఘకాలిక సగటు వర్షపాతంలో కేవలం 90 శాతం మాత్రమే కురిసే అవకాశం ఉంది. తీవ్రమైన ఉష్ణోగ్రతలు, నీటి ఎద్దడి కారణంగా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎల్ నినో వల్ల అనావృష్టి ఏర్పడి ఆహార ద్రవ్యోల్బణం పెరిగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

## మరో నాలుగు చెరువుల పునరుద్ధరణ

**107 కోట్లతో చేపట్టిన హైడ్రా**

**హైదరాబాద్,**

నగరంలో వరదల కట్టడి, భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీచెరువుల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా రూ. 107 కోట్ల భారీ వ్యయంతో మరో నాలుగు ప్రముఖ చెరువుల అభివృద్ధి పనులను హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్ అధికారికంగా ప్రారంభించారు. ఇబ్రహీంపట్నంలోని పెద్ద చెరువు, కాముని చెరువుల వద్ద ఆయన స్వయంగా భూమి పూజ చేసి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. హైడ్రా చేపట్టిన ఈ పునరుద్ధరణ జాబితాలో ఇబ్రహీం పెద్ద చెరువు, భగీరథమ్మ చెరువు, కాముని చెరువు, కాప్రా చెరువులు ఉన్నాయి. మొత్తం 311 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఉన్న ఈ నాలుగు చెరువులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేలా పక్కా ప్రణాళికను సిద్ధం చేశారు. వీటిని కేవలం జలాశయాలుగానే కాకుండా, స్థానికులకు ఆహ్లాదాన్ని పంచే అద్భుతమైన పర్యాటక కేంద్రాలుగా మార్చనున్నారు. ఇందులో భాగంగా చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లు, పిల్లల కోసం ప్రత్యేక ప్లే ఏరియాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు పెద్ద చెరువుల్లో పర్యాటక శాఖ సహకారంతో త్వరలోనే బోటింగ్ వ్యవస్థను కూడా అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

న్యూస్ వార్
వార్తా పత్రిక

# చండూరు సంతలో బట్ట సంచుల పంపిణీ



చండూరూ జులై 3 (న్యూస్ వార్ )

చండూర్ వాలా టీం సభ్యులు పర్యావరణ పరిరక్షణలో భాగంగా చండూరు సంతలో కూరగాయలు ఇతర నిత్యవసర వస్తువులు కొనుగోలు చేసే వినియోగదారులకు మున్సిపల్ కమిషనర్ చేతులమీదుగా బట్ట సంచులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతు చండూరు వాల బ్యానర్ తో యువకులు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టటం హర్షనీయమని అన్నారు. సంతలో వస్తువులు కొనుగోలు చేసే ప్రజలు కూడ ఈకార్యక్రమం నిర్వహించిన చండూరు వాలసభ్యులను అభినందించారు.

# చేనేత సహకార సంఘం ఎన్నికలకు శ్రీ భావనాఋషి భద్రావతి దేవి ప్యానెల్ నామినేషన్ దాఖలు

చౌటుప్పల్ జులై 3 (న్యూస్ వార్)

చేనేత సహకార సంఘం ఎన్నికల్లో భాగంగా శ్రీ భావనాఋషి బద్రావతి దేవి ప్యానల్ అభ్యర్థులు గోశిక రవి, కందగట్ల విఠల్, గుర్రం నరసింహ, గోశిక పురుషోత్తం, గోశిక నరసింహ, గోశిక మురళి,గోశిక భాస్కర్, గుర్రం సత్తమ్మ, కోనం వినోద, గుర్రం నరసింహ, వనం పాండు,శుక్రవారం తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో చౌటుప్పల్ పద్మశాలి అధ్యక్షుడు గోషిక స్వామి, మాజీ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు గుర్రం రవీందర్, చేనేత సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షుడు గోషిక వెంకటేశం, గోశిక అంజయ్య,గజం ధనంజయ, గోశిక బిక్షపతి, వనం ధనంజయ, తడక భీమయ్య, ఒడిచర్ల రాజయ్య, సుంకి రవి, కందగట్ల మధుసూదన్, గోశిక జగన్, గుర్రం నరసింహ, తడక దామోదర్, బాలరాజు గోషిక నరహరి ధనుంజయ బావన ఋషి, గోశిక నీరజ, గోశి అనిత, తడక సురేఖ, గోశిక హైమావతి, నోముల శారదాంబ అధిక సంఖ్యలో చేనేత కార్మిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# సర్ మరియు ఉచిత కంటి వైద్య శిబిరంపై అవగాహన సదస్సు

చౌటుప్పల్ జులై 3 (న్యూస్ వార్)

తెలంగాణలో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై మరియు జూలై 5 ఆదివారం రోజున కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరం పై కాంగ్రెస్ పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్షులు బోయ దేవేందర్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో లక్కారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ అర్హులైన పేదల ఓట్లు తొలగిపోకుండా కాపాడాలని, బూత్ స్థాయి కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు, ప్రతి కార్యకర్త ఇంటింటికీ తిరిగి సర్వే ప్రక్రియను పర్యవేక్షించాలని. కొత్త ఓటర్లను చేర్పించడం, పాత ఓట్లలో ఏవైనా తప్పులుంటే సరిదిద్దడం వంటి ప్రధాన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. మండల, మున్సిపల్ స్థాయిలో జరుగుతున్న ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు, తప్పుల సవరణ, మరియు కొత్త ఓట్ల నమోదుపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ప్రజా సంక్షేమం: ఓటు హక్కును కోల్పోవడం వల్ల పేదలకు ఆధార్, రేషన్ కార్డులు కూడా



అందకుండా పోయే ప్రమాదం ఉందని, కాబట్టి ప్రతి ఓటును రక్షించుకునే బాధ్యత .నాయకుల పైనే ఉందన్నారు ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ బలాన్ని పెంచాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కాంగ్రెస్ నాయకులు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్ , మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెనగోని అంజయ్య గౌడ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# గణేష్ నగర్‌లో అండర్లైన్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



చౌటుప్పల్ జులై 3 (న్యూస్ వార్)

మున్సిపాలిటీ లోని 14 వ వార్డు గణేష్ నగర్ లో అండర్లైన్ డ్రైనేజీ పనులకు మున్సిపల్ చైర్మెన్ తోపాటు వార్డ్ కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాక చిరంజీవి, చింతల ఉమా మహేశ్వరి సాయిలు, బత్తుల జయమ్మ దాస్, కో ఆప్షన్ సందగల్ల విజయ సతీష్, పస్తం గంగరాములు, కాలనీ వాసులు వర్కాల రవి, కామిషెట్టి చంద్ర శేఖర్ ఉడుగు వెంకటేష్, చెరుకు రాజు ,శివకుమార్ చారి,బాబా, గుత్తా ధనలక్ష్మి, తండా లక్ష్మమ్మ,పందుల విజయ మొదలైనవారు పాల్గొన్నారు.

# ఎల్‌నినోతో తక్కువ వర్షపాతం

## కేంద్రం తాజా అంచనాలు

న్యూఢిల్లీ

ఎల్ నినో ప్రభావం కారణంగా దేశంలో సాధారణం కంటే తక్కువగా వర్షాలు కురిసే 315 జిల్లాలను కేంద్ర వ్యవసాయ శాఖ గుర్తించింది. ఈ జిల్లాలు కలిగిన ఆయా రాష్ట్రాలు తమ అత్యవసర ప్రణాళికలను అమలు చేయాలని ఆదేశించింది. ఈ 315 జిల్లాల్లో 25 శాతం కంటే తక్కువ సాగునీటి వసతి కలిగిన 111 జిల్లాలను అత్యంత ప్రమాదకమైన కేటగిరీగా గుర్తించారు. 25 నుంచి 50 శాతంలోపు సాగునీటి వసతి ఉన్న మరో 76 జిల్లాలను మధ్యస్థ ప్రమాదకర కేటగిరీలో చేర్చగా, 50 శాతం కంటే ఎక్కువ సాగునీటి సౌకర్యం ఉన్న 128 జిల్లాలను సాపేక్షంగా తక్కువ ముప్పు ఉన్న ప్రాంతాలుగా పరిగణించారు. అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్న జిల్లాలు ఎక్కువగా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో కేంద్రీకృతమై ఉన్నాయి. మిగిలిన జిల్లాలు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, బీహార్, జార్ఖండ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నాయి. బలహీనమైన రుతుపవనాల ప్రభావాన్ని తట్టుకునేందుకు పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు, నూనె గింజల సాగువైపు రైతులను ప్రోత్సహించాలని కేంద్రం రాష్ట్రాలకు సూచించింది. పంటల వైవిధ్యం, తేమ సంరక్షణ, సమర్థవంతమైన నీటి యాజమాన్యం వంటి వ్యూహాలను అనుసరించాలని తెలిపింది. చెరువుల మరమ్మతులు, చెక్ డ్యామ్‌ల పునరుద్ధరణ, కాలువల్లో పూడికతీత, నీటి సంరక్షణ నిర్మాణాల విస్తరణ ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని బలోపేతం చేయాలని రాష్ట్రాలను ఆదేశించింది. మరోవైపు 2026 ద్వితీయార్థంలో ఎల్ నినో తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందని ఐక్యరాజ్యసమితి వాతావరణ సంస్థ హెచ్చరించింది. 'సౌత్ ఏషియన్ ?÷–లకెమేట్ అవుట్ లుక్ ఫోరం' అంచనాల ప్రకారం భారతదేశంలో దీర్ఘకాలిక సగటు వర్షపాతంలో కేవలం 90 శాతం మాత్రమే కురిసే అవకాశం ఉంది. తీవ్రమైన ఉష్ణోగ్రతలు, నీటి ఎద్దడి కారణంగా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎల్ నినో వల్ల అనావృష్టి ఏర్పడి ఆహార ద్రవ్యోల్బణం పెరిగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

# ఎన్టీపీసి సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ పూర్తి

## వాణిజ్య ఉత్పత్తిలోకి

## 176మెగావాట్ల సోలార్ విద్యుత్

కరీంనగర్,

రామగుండం ఎన్టీపీసీలోని బ్యాలెన్స్ రిజర్వాయర్‌లో 176మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టు పూర్తిస్థాయి వాణిజ్య ఉత్పత్తి దశలోకి చేరుకుంది. తాజాగా మంగళవారం చివరి 41.6మెగావాట్ల యూనిట్ కమర్షియల్ ఆపరేషన్‌లోకి వచ్చింది. ఈ ప్రాజెక్టులో 56మెగా వాట్ల ఫ్లోటింగ్ సోలార్, 120మెగావాట్ల సర్ఫేస్‌సోలార్ ప్రాజెక్టును నిర్మించారు. ఎన్టీపీసీ రిజర్వాయర్‌లో ఇంతకుముందు 100మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును నిర్మించారు. మూడేళ్లుగా ఈ ప్రాజెక్టు పూర్తి స్థాయి సామర్థ్యంతో పనిచేస్తుంది. ఈక్రమంలో ఈప్రాజెక్టు విస్తరణను ఎన్టీపీసీ యాజ మాన్యం చేపట్టింది. 176మెగావాట్ల కంబైన్డ్ సోలార్ ప్రాజెక్టుకు సంబంధించి తొలిదశ వంద మెగావాట్లు గత మే 2న, రెండో దశ 34.4 మెగావాట్లు మే29న వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించాయి. తాజాగా మిగిలిన 41.6 మెగావాట్లు మంగళవారం నుంచి అందు బాటులోకి వచ్చింది. దీంతో దేశవ్యాప్తంగా ఎన్టీపీసీ సంస్థ మొత్తం స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 90,899మెగావాట్లకు, వాణిజ్య విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 89,819 మెగావాట్లకు పెరిగింది.

# మరో నాలుగు చెరువుల పునరుద్దరణ

## 107 కోట్లతో చేపట్టిన హైడ్రా

హైదరాబాద్,

నగరంలో వరదల కట్టడి, భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీచెరువుల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా రూ. 107 కోట్ల భారీ వ్యయంతో మరో నాలుగు ప్రముఖ చెరువుల అభివృద్ధి పనులను హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్ అధికారికంగా ప్రారంభించారు. ఇబ్రహీంపట్నంలోని పెద్ద చెరువు, కాముని చెరువుల వద్ద ఆయన స్వయంగా భూమి పూజ చేసి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. హైడ్రా చేపట్టిన ఈ పునరుద్ధరణ జాబితాలో ఇబ్రహీం పెద్ద చెరువు, భగీరథమ్మ చెరువు, కాముని చెరువు, కాప్రా చెరువులు ఉన్నాయి. మొత్తం 311 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఉన్న ఈ నాలుగు చెరువులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేలా పక్కా ప్రణాళికను సిద్ధం చేశారు. వీటిని కేవలం జలాశయాలుగానే కాకుండా, స్థానికులకు ఆహ్లాదాన్ని పంచే అద్భుతమైన పర్యాటక కేంద్రాలుగా మార్చనున్నారు. ఇందులో భాగంగా చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లు, పిల్లల కోసం ప్రత్యేక ప్లే ఏరియాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు పెద్ద చెరువుల్లో పర్యాటక శాఖ సహకారంతో త్వరలోనే బోటింగ్ వ్యవస్థను కూడా అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,